“సత్కార్యాలలో దేనినీ అల్పమైనదిగా భావించకండి; అది మీ సహోదరుణ్ణి చిరునవ్వు ముఖంతో, ఉల్లాసంగా కలవడమైనా సరే”

అబూజర్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : “ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా
పలికినారు – “సత్కార్యాలలో దేనినీ అల్పమైనదిగా భావించకండి; అది మీ సహోదరుణ్ణి చిరునవ్వు ముఖంతో, ఉల్లాసంగా కలవడమైనా సరే”. [ప్రామాణికమైన హదీథు] [ముస్లిం నమోదు చేసినారు:]

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం – సత్కార్యాలు చేయుటను గురించి ఉద్బోధిస్తున్నారు. సత్కార్యము ఎంత చిన్నదైనా దానిని అల్పమైనదిగా భావించరాదు. అందులో మనం ఎవరినైనా కలిసినపుడు వారిని ఉల్లాసంగా, చిరునవ్వు ముఖంతో పలుకరించడం, ఒక ముస్లిం సహోదరుని ముఖం పై ఉల్లాసం, సంతోషం, చిరునవ్వు చూడడం ఉన్నాయి. కనుక ప్రతి ముస్లిం తమ తోటి వారిని, తమ సహోదరులను పలుకరించునపుడు వీటిని ధ్యానంలో ఉంచుకోవాలి.

http://sunnah.global/hadeeth/te/show/5348